క్లుప్తంగా

విద్యార్థులకు నీతి కథల బోధన



వేసవి విజ్ఞాన తరగతులకు హాజరైన విద్యార్థులు

నరసాపురం: నరసాపురం గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరంలో గురువారం పిల్లలకు నీతి కథలు చెప్పారు. అలాగే పిల్లలతో అనుభవజ్ఞులైన తెలుగు అధ్యాపకులు పద్యాలు చదివించారు. తెలుగు టు ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్, యోగా, చెస్ వంటి ఆటలు నేర్పించారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులకు మంచి స్పందన వస్తోందని, ప్రతీ రోజు తరగతులకు వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి చెప్పారు.

26న బార్ అసోసియేషన్ పాలకవర్గ ఎన్నిక

నరసాపురం : నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి పూరిళ్ల శ్రీనివాస్ చెప్పారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి ఏడాది పదవీకాలానికి సంబంధించి నూతన పాలకవర్గాన్ని న్యాయవాదులు ఎన్నుకుంటారని చెప్పారు. ఈ నెల 15, 16 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 17న నామినేషన్ల పరిశీలన ఉంటుందని చెప్పారు. అలాగే 20 వరకూ నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. 26 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటలు వరకూ పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

టీడీపీ నేత పట్టాభిపై చర్యలు తీసుకోవాలి

కాళ్ల: మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పై టీడీపీ నేత పట్టాభి చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బొండాడపేట సర్పంచ్ పచ్చిగోళ్ల సత్యనారాయణ గురువారం కాళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన ఓ టీవీ డిబేట్లో మంత్రి కారుమూరి నాగేశ్వరావును దూషిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోనేది లేదని మండిపడ్డారు. పట్టాభి పై టీవీ రిపోర్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేశారు. మంత్రి కారుమూరి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీసీ నాయకులంతా ఏకమవుతారన్నారు. బీసీ సంఘం నాయకులు కొండేటి శివకుమార్, గోళ్ల వెంకట రాంబాబు, గంగుల వీరాంజనేయులు, గుత్తికొండ సత్యనారాయణ తదితర బీసీ నాయకులు రాసిన ఫిర్యాదును ఎస్సై మూర్తికి అందజేశారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

సాక్షి, భీమవరం : భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మత్తుపదార్థాలు – మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అనేక అనర్థాలకు దారితీస్తుందన్నారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వీవీవీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తోందని దీనికి ప్రజలంతా సహకరించాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అంతేగాకుండా వారంతా మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల యాంటి డ్రగ్స్ కమిటీ సభ్యులు జీవీఎస్ పద్మారావు, ఏసీఎస్‌వీ ప్రసాద్, జి చలపతిరాజు, డి.చంద్రశేఖర్, యు.నాగబాబు, సెబ్ ఎస్సైలు జి సునీల్‌కుమార్, బి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

పాలకోడేరు: చదువుకు పేదరికం అడ్డు కాదని, జగనన్న ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తూ, పేద విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తోందని పాలకోడేరు మండలం పరిషత్ చైర్మన్ భూపతిరాజు చంటి రాజు అన్నారు. పదో తరగతి పరీక్షల్లో వేంద్ర హై స్కూల్ లో తోట దేవిశ్రీ సాయి శ్రీకర్ (566), వనుం వెంకట అవినాష్ (551), పిండి సూర్య మాధురి (535), పాలా తనూజ(535), వనుం గౌతమ్ కుమార్ (525), జోగి ప్రశాంత్ కుమార్(523), వీరవల్లి జయ మౌనిక (504)లు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, మంచి మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులకు గురువారం పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడలి నాగేశ్వరి, ఉపసర్పంచ్ భూపతి రాజు సుబ్బరాజు, విద్యా కమిటీ చైర్మన్ బుడితి నాగరాజు, ఎంపీటీసీ పాలాజ్యోతి, వార్డు మెంబర్లు కిరణ్ గోపి, బాలాజీ ప్రధానోపాధ్యాయులుఆనంద హరిప్రసాద్, వేగి రమణ, ఎ.శ్యాంబాబు, విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తీరంలో పర్యాటక అభివృద్ధి

నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం



పేరుపాలెం బీచ్‌లో నిర్మించిన రిసార్ట్స్

మొగల్తూరు: జిల్లాలోనే ఏకైక బీచ్‌లుగా పేరొందిన కేపీపాలెం, పేరుపాలెం బీచ్‌లు మరింత అభివృద్ధి చెందనున్నాయి. నియోజకవర్గంలో సుమారు 19 కిలోమీటర్ల సముద్ర తీరమున్నా ముఖ్యంగా మొగల్తూరు మండలంలోని కేపీపాలెం, పేరుపాలెం బీచ్‌లు పర్యాటక ప్రాంతంగా రాష్ట్రవ్యాప్తంగా పేరుతెచ్చుకున్నాయి. అయితే ఎప్పటినుంచో అభివృద్ధికి దూరమైన పేరుపాలెం బీచ్ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గత వారం రూ.కోటితో దివంతగ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని, మ్యూజియం నిర్మాణానికి చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. ప్రతీ ఏటా కార్తీకమాసంలో లక్షలాది మంది పర్యాటకులు బీచ్‌లను సందర్శిస్తారు. తీరం పొడవునా కొబ్బరి తోటలుండటం కేరళలోని కోవలం బీచ్ తరువాత ఇక్కడే ఉండటం విశేషం. అందువల్ల ఇక్కడకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

బీచ్‌లో రిసార్ట్స్‌కు ప్రతిపాదనలు

కేపీ పాలెం, పేరుపాలెం బీచ్‌లను కలిపి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి బీచ్‌గా 2020 ఫిబ్రవరిలో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్‌లో నామకరణం చేశారు. ఈ బీచ్‌ల్లో ఇప్పటికే టూరిజం శాఖ ఆధ్వర్యంలో రిసార్ట్స్ నిర్మించారు. అయితే బీచ్‌లను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు రిసార్ట్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపడడంతో ప్రభుత్వం అంగీకరించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీచ్‌ల అభివృద్ధి విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవడంతో 2020 ఫిబ్రవరిలో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్‌కు అనుమతిలిచ్చి నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే పేరుపాలెం బీచ్ నుంచి కేపీ పాలెం బీచ్ వరుకు ఉన్న 3.5 కిలో మీటర్ల రహదారిని రూ.3 కోట్లతో డబుల్ రోడ్‌గా నిర్మించారు. అంతే కాక పేరుపాలెం, కేపీపాలెం ప్రధాన రహదారులతో పాటు గ్రామంలోని రహదారులన్నిటినీ బీచ్‌కు అనుసంధానించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

బీచ్‌లో మహానేత విగ్రహం

కేపీ పాలెం బీచ్‌లో మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి 20 అడుగుల కాంస్యం విగ్రహం ఏర్పాటుతో పాటు ఆయన జీవిత విశేషాలను తెలియజేసేలా మ్యూజియం ఏర్పాటు చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేయడంతో విగ్రహం మరియు మ్యూజియం ఏర్పాటు శంకుస్థాపన చేశారు.

బీచ్‌లో రిసార్టుల నిర్మాణం



బీచ్‌లను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంకూడా సానుకూలంగా స్పందించింది. బీచ్‌లో రిసార్టుల నిర్మాణానికి ఈ ఏడాది మార్చిలో విశాఖలో జరిగిన జీ-20 సదస్సులో రెండు ఎంఓయులు జరిగాయి. తీరంలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహం, మ్యూజియం ఏర్పాటైతే బీచ్‌కు మరింత శోభ వస్తుంది.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్‌విప్

ఒరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



కాజ పడమర గ్రామంలో ఒరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

యలమంచిలి: కాజ పడమర గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పంట బోదిలోనికి ఒరిగిపోయింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోని ఇళ్లకు విద్యుత్ సరఫరలో అంతరాయం ఏర్పడింది. సర్పంచ్ గుబ్బల వేణు గోపాలస్వామి వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో విద్యుత్ సిబ్బంది వచ్చి ట్రాన్స్‌ఫార్మర్‌ను అర్ధరాత్రి వరకు మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



వైఎన్ కళాశాలలో వాకింగ్‌ట్రాక్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ప్రస్తుత రోజుల్లో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ముఖ్యంగా నడక మంచి వ్యాయామమని చెప్పారు. ప్రభుత్వ నిధులు రూ.12 లక్షలతో వైఎన్ కళాశాల గ్రౌండ్‌లో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ వైఎన్ కళాశాల గ్రౌండ్‌లో ఉదయం, సాయంత్రం వేళల్లో పట్టణవాసులు పెద్దసంఖ్యలో వాకింగ్ చేస్తారన్నారు. గతంలో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే బాగుంటుందని గతంలో వాకర్స్‌క్లబ్ వారు తన దృష్టికి తీసుకొచ్చారని, దీంతో నిధులు మంజూరు చేశామన్నారు. పనులు తక్కువ సమయంలో పూర్తయ్యేలా చర్యలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంటరమణ, వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, కౌన్సిలర్లు బర్రి జయరాజు, మల్లాడి బుజ్జి, కోటిపల్లి సురేష్, కేసరి గంగరాజు, కళాశాల పాలకవర్గ సభ్యుడు పోలిశెట్టి రఘురామారావు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన..

పట్టణంలోని 8వ వార్డులో రూ.14 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్ విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 21 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. కమ్యూనిటీహాల్స్ నిర్మాణం స్థానికులకు ఉపయోగంటూ ఉంటుందని చెప్పారు. మరో నాలుగునెలల్లో మొదలు పెట్టిన అన్నిచోట్లా కమ్యూనిటీహాల్స్ నిర్మాణాలు పూర్తవుతాయని వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కోటిపల్లి దొరయ్య, వల్లభూని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజల సంక్షేమం కోసం కృషి



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసిన శెట్టిబలిజ సంఘ నాయకులు

పెనుగొండ: శెట్టి బలిజ సామాజిక వర్గ సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. గురువారం తూర్పుపాలెంలో కొడమంచిలి శెట్టిబలిజ యువజన సంఘ నాయకులు, పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. జక్కంశెట్టి వారి పాలెంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి టీటీడీ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో శెట్టి బలిజలకు 8 మందికి సొసైటీ పదవులు కేటాయించినట్లు తెలిపారు. అంతేకాకుండా, పార్టీ పదవుల్లోనూ సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, బొక్కా రామకృష్ణ, జక్కంశెట్టి నాగవిష్ణు, జక్కంశెట్టి వెంకట సుబ్బారావు, పెచ్చెట్టి అచ్యుతరావు, పెచ్చెట్టి రంగారావు, పితాని గణపతి, నర్గాన లక్ష్మణరావు, కాండ్రేగుల వీర రాఘవులు, జక్కంశెట్టి వీరా శంకర్, జక్కంశెట్టి శ్రీరాములు, జక్కంశెట్టి శ్రీనివాస్, జక్కంశెట్టి పద్మారావు, షేక్ బాబ్జీలు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.10 లక్షలు

కొఠాలపర్రులో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. కొఠాలపర్రుకు చెందిన ఎస్సీ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు తూర్పుపాలెంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

భీమలాపురంలో సమస్యలు పరిష్కరించాలి

భీమలాపురంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలంటూ భీమలాపురం గ్రామానికి చెందిన పలు వురు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలసి విన్నవించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జి మొల్లేటి రామకృష్ణ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి



భగ్గేశ్వరంలో మంచినీటి ఫిల్టర్‌బెడ్స్‌ను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మునిసిపాల్టీలో విలీనమైన గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయనున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు పట్టణంలో విలీనమైన భగ్గేశ్వరం గ్రామంలో గురువారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్ పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. భగ్గేశ్వరంలోని ప్రధాన డ్రెయిన్‌తో పాటు కాలనీలోని డ్రెయిన్ల మరమ్మతులు తక్షణం చేపట్టాలని శ్రీనివాస్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. వేసవిలో మంచినీటి ఎద్దడి ఉన్న గ్రామంలోని శివారు ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా మంచినీరు అందించాలని ఆదేశాలిచ్చారు. గ్రామంలో మండల పరిషత్ నిధులతో ప్రారంభించిన ఫిల్టర్‌బెడ్స్ పనులను ఆయన పరిశీలించారు. వీటిలో రెండు ఫిల్టర్ బెడ్స్ పనులు పూర్తయ్యాయని, మరో ఫిల్టర్ బెడ్ పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మునిసిపల్ సాధారణ నిధులతో డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, మునిసిపల్ డీఈ సాంబశివుడు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, నాయకులు ఎం.మైఖేల్‌రాజు, పార్సి వెంకటరత్నం, శిద్ధాని శివకోటయ్య, పెచ్చెట్టి కోటేశ్వరరావు, శిద్ధాని మహేష్‌కుమార్, అందే మార్కొండేయులు, జోగి శ్రీను, అందే అంకయ్య పాల్గొన్నారు.

ముగిసిన క్రీస్తు ఉజ్జీవ మహాసభలు



పాలమూరులో క్రీస్తు సువార్త ఉజ్జీవ సభలో ప్రత్యేక గీతాలు ఆలపిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: క్రైస్తవ విశ్వాసులు నైతిక విలువలతో జీవిస్తూ నిత్యం దేవుని ప్రార్థిస్తూ జీవనం సాగించాలని అమ్మ తేజ మినిస్ట్రీస్ (కొత్తగూడెం) పాస్టర్ అమ్మ తేజ కోరారు. పాలకొల్లు మండం పాలమూరు బుంగ సామ్యేలు గారి కొబ్బరితోటలో లంకలకోడేరు పేరీస్ పాస్టర్ బీవీ రత్నం అధ్యక్షతన గత మూడు రోజులుగా జరిగిన క్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలు గురువారం రాత్రితో ముగిశాయి. అమ్మతేజ మినిస్ట్రీస్ సిస్టర్ బ్లెస్సీ, పాస్టర్ అరుణ్ తదితరులు పాల్గొని క్రైస్తవ వర్తమానం అందించారు. ప్రపంచంలోని ప్రజలందరి క్షేమం కోసం ప్రార్థించేవారు క్రైస్తవులని, క్రైస్తవుడుగా జీవించడం మంటే వారి జీవితాలకు ధన్యత లభించినట్లేనన్నారు. పేరీస్ డెలిగేట్ తండా ఇస్సాక్‌రాజు, హైకోర్టు న్యాయవాది (హైదరాబాద్) బుంగ నిర్మల్‌కుమార్, బుంగ పోలు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉజ్జీవ సభల్లో లంకలకోడేరు పారీస్‌లోని పాలమూరు, జొన్నలగరువు, శివదేవునిచిక్కాల, కాపవరం, బల్లిపాడు గ్రామాల్లోని విశ్వాసులు పాల్గొన్నారు.

రైతులకు శ్రీరంగనాథరాజు అండ



పెనుగొండ మండల పరిషత్ సమావేశంలో అభివృద్ధి పనులు వివరిస్తున్న ఎంపీడీఓ కృష్ణంరాజు

పెనుగొండ: అకాల వర్షంతో ఇబ్బందులు పడ్డ రైతులకు రాష్ట్ర ప్రభుత్వ అండతో పాటు, మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సొంత ఖర్చులతో గోనే సంచులు సమకూర్చి అండగా నిలిచి రైతుల మన్ననలు పొందుతున్నారని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. గురువారం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ఎక్కడా గోనే సంచులు కొరత రాకుండా మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు నగదు చరిత్రలో ఎక్కడాలేని విధంగా మూడు, నాలుగు రోజుల్లోనే నగదు జమచేసిందన్నారు. రైతులకు ఎపుడూ అండగా ఉంటామన్నారు.

రూ.1.75 కోట్లుతో అభివృద్ధి పనులు

మండలంలో రూ.1.75 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీడీవో డీబీఆర్ కృష్ణంరాజు తెలిపారు.గ్రామాల్లోని రహదారుల, డ్రెయిన్లు, సామాజిక భవనాల అభివృద్ధికి వీటిని ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

రూ.1.17 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

మండలంలో 82 మంది రైతులకు ధాన్యం కొనుగోల నిమిత్తం రూ.1.17 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు మండల వ్యవసాయాధికారి పి.స్పందన సభ్యులకు వివరించారు. మండలంలో ఇప్పటికే 50 శాతం కోతలు పూర్తయ్యాయని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరించామన్నారు. తేమ శాతం అధికంగా ఉన్నా రైతులు త్వరితగతిన ధాన్యాన్ని ఆర్‌బీకే కేంద్రాల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సత్వరం సమాచారం అందించాలని కోరారు. ఎన్ఆర్‌ఈజీఎస్ ద్వారా కాలువల పూడిక తీత పనులు చేపడతామని ఏఈ జి జయశంకర్ తెలిపారు. గ్రామాల్లోని సమస్యలపై ఎంపీటీసీ సభ్యులు చర్చించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పోదూరి గోవర్ధన, వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు దళితులంటే గౌరవం



రాష్ట్ర కార్యదర్శిగా నాగరాజును నియమిస్తూ నియామక పత్రం అందిస్తున్న పుష్పరాజ్

పెనుగొండ: దేశ పటిష్టతకు పునాది వేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ మైదానంలో ఏర్పాటు చేయడం అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితులపై ఉన్న గౌరవం అర్థమవుతుందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజు అన్నారు. గురువారం ఆచంట వేమవరంలో జరిగిన మాల మహానాడు సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.నాగరాజును నియమిస్తూ నియామక పత్రం అందించారు. ఇప్పటి వరకూ ఎన్ని ప్రభుత్వాలు మారినా హామీగానే నిలిచిపోయిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగన్ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ప్రతీ ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు తీసుకువెళ్లడంతో సీఎం జగన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యకు ప్రాధాన్యత నిస్తూ అంబేడ్కర్ ఆశయాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేతల సువర్ణరాజు, రాష్ట్ర కార్యదర్శి నంది జయరాజు, జిల్లా కార్యదర్శులు కొలాటి ప్రసాదరావు, చిల్లే రాజ్‌కుమార్, బల్లా త్రిమూర్తులు, చిగురు పాటి రాజేష్, పిట్టా వినోద్‌కుమార్, తొర్లపాటి భాగ్యరాజ్, దాసరి చిరంజీవి, రాఘవ, పీతల తేజ, మేడపాటి తేజ తదితరులు పాల్గొన్నారు.

200 రోజుల ఉపాధి పనులు చూపాలి

పెనుగొండ: ఉపాధి పనులు రెండు పూటాల పనివిధానాన్ని తీసుకు వచ్చి, ప్రతీ ఉపాధి కూలీలకి 200 రోజుల ఉపాధి పనులు చూపాలని మండల వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి షేక్ పాదుషా డిమాండ్ చేశారు. గురువారం పెనుగొండ అడ్డపుంత, కొఠాలపర్రుల్లో ఉపాధి కూలీలతో కలిసి సమస్యలపై చర్చించారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి పనులకు మరింతగా నిధులు కేటాయించి, పనిదినాలు పెంచాలని లేదంటే ఆందోళన చేడతామని హెచ్చరించారు. ఈ నెల 12న భీమవరం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

పాలమూరులో చోరీ

పెనుమంట్ర: మండలంలోని పాలమూరు గ్రామంలో గురువారం తెల్లవారుజామున యామజాల కాశీవిశ్వనాథం ఇంట్లో చోరీ జరిగింది. ఈ చోరీలో 30 వేలు నగదు, కాసు బంగారపు గొలుసు దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం ఈ చోరీ జరిగిన సమయంలో కాశీవిశ్వనాథం ఆయన తండ్రి నర్సింహమూర్తి మాత్రమే ఇంట్లో ఉన్నారు. మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఈ ఇంట్లో దొంగలు మెయిన్ తలుపు గేటు గొళ్లాన్ని తీసి హాలులో ప్రవేశించిన దొంగలు తండ్రి కొడుకులు నిద్రిస్తున్న గదికి గడియవేసి పక్క గదిలో చోరీకి పాల్పడ్డారు. కాశీవిశ్వనాథం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెనుమంట్ర ఎస్సై బి.సురేంద్రకుమార్ తెలిపారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

భీమవరం అర్బన్: అర్హులైన పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తుందని తహసీల్దార్ వై.రవికుమార్ అన్నారు. గొల్లవానితిప్పలో గురువారం ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు స్థలం కోసం గుర్తించిన భూమిలోని రైతులు కోర్టును ఆశ్రయించడంతో రైతులు, లబ్ధిదారులతో సమావేశమయ్యారు.

అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెలివెల గ్రామ పెదపేట సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: మండలంలోని వెలివెల గ్రామంలో ఉన్న రిజర్వ్ స్థలంలో అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలంటూ తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజుకు వినతి పత్రం అందజేశారు. గురువారం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన వెలివల గ్రామ పెదపేట సభ్యులు మాట్లాడుతూ 1983లో ఆర్.ఎస్ నెంబర్ 93లో 3, 4ఎ, 4బి2 స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. ఈ లే అవుట్‌లో ఉత్తరం వైపున వాటర్ ట్యాంకుతో రిజర్వ్ స్థలం ఉంది. ఆ స్థలంలో అంబేడ్కర్ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించుకోవడానికి అధికారులను అనుమతి కోరదామని తమ సంఘ సభ్యులందరూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇటీవల ఆ స్థలంలో కొందరు ఆక్రమించుకున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన స్థలాన్ని ఖాళీ చేయించి తమ సంఘ భవనం ఏర్పాటుకు అనుమతులివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదపేట సంఘ సభ్యులు కోటి రాంబాబు, వి.ఏడుకొండలు, బి.మాణిక్యాలరావు, జీవీవీ సత్యనారాయణ, వి.చంతయ్య, సీహెచ్ నాగేశ్వరరావు, జి.జగదీశ్వరరావు, జల్లి జగన్నాధరావు, బి.మోషి తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఇబ్బందులపై అధికారుల దృష్టి



రైతులతో మాట్లాడుతున్న నరసాపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈద అనిలకుమారి

యలమంచిలి: అకాల వర్షం వలన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి నరసాపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈద అనిలకుమారి, మండల వ్యవసాయాధికారి చిండులూరి దేవి గురువారం మండలంలోని గుంపర్రు, కాంభొట్లపాలెం, చింతదిబ్బ గ్రామాలలో పర్యటించారు. నేరుగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారు. వారం క్రితం కురిసిన అకాల వర్షానికి తడచిన ధాన్యాన్ని ఎలా ఆరబెట్టాలి?రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని ఏ విధంగా అమ్ముకోవచ్చో? రైతులకు వివరించారు. తేమ శాతం ఎక్కువగా ఉంటే ఏ విధమైన చర్యలు తీసుకోవాలి? ముక్కవుతున్న ధాన్యాన్ని ఏం చేయాలో? వివరించారు. వాతావరణం రోజుకో విధంగా ఉంటున్న నేపథ్యంలో రైతులు సాధ్యమైనంత త్వరగా ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి యలమంచిలి మండల చైర్మన్, బూరుగుపల్లి సొసైటీ త్రిసభ్య కమిటి చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డి రైతులు గణపాబత్తుల ఏసుబాబు, జడ్డు బదరీ నారాయణ, పెచ్చెట్టి శ్రీనివాసరావు, అప్పారి వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.